విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 15, మార్చి 2025

నీటి సౌకర్యం కల్పించిన సర్పంచ్

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని బోయలకుంట్ల గ్రామ పంచాయతీలో గల జగనన్న కాలనీకి శుక్రవారం నూతన పైపులైన్లు వేసి నీటి సౌకర్యం కల్పించినట్లు గ్రామపంచాయతీ సర్పంచ్ జింకల నాగన్న పేర్కొన్నారు. జగనన్న కాలనీలో నీటి ఎద్దడి సమస్య తీవ్రంగా ఉందని కాలనీ ప్రజలు తెలిపారు. స్పందించిన సర్పంచ్ మరియు వైసీపీ నాయకులు నీటి సమస్య పరిష్కారానికి సత్వరమే కృషి చేశారని అన్నారు. గ్రామీణ నీటి సరఫరా పైపులైన్లు వేసి కాలనీ ప్రజలకు నీటి సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. సమీపించిన వేసవిని దృష్టిలో పెట్టుకొని వీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా సమస్య పరిష్కారానికి కృషి చేసినట్లు సర్పంచ్ జింకలు నాగన్న తెలిపారు. నీటి కొరతతో సతమతమైన కాలనీ ప్రజలు సమస్య తీరడంతో హర్షం వ్యక్తం చేయడం జరిగిందన్నారు.

చౌడేశ్వరి అమ్మవారికి పల్లకి సేవ

విశాలాంధ్ర - బనగానపల్లె: మండల పరిధిలోని నందవరం గ్రామంలో వెలిసిన చౌడేశ్వరి అమ్మవారికి శుక్రవారం సందర్భంగా పల్లకి సేవ కార్యక్రమం ఈవో కామేశ్వరమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా హెూలీ వేడుకలు

విశాలాంధ్ర - చాగలమర్రి: మండలంలోని ఆయా గ్రామాలలో శుక్రవారం హెూలీ పండుగలో ఘనంగా జరుపుకున్నారు. హెూలీ పండుగ అంటేనే చిన్నారులకు ఎనలేని ఆనందపడతారు. మండలం లోని ముత్యాలపాడు తాండా, కేపీ తాండా, ఓజి తాండా గ్రామాలలో చిన్న పెద్ద తేడా లేకుండా రంగులు వేసుకుంటూ హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు మోదుగ పువ్వుతో తయారుచేసిన రంగులను ఒకరికి ఒకరు చల్లుకుంటూ ఆనందంగా హెూలీ జరుపుకున్నారు. గిరిజనులు నృత్యాలు చేసుకుంటూ హెూలీ పండుగ సందర్భంగా ఆనందంగా సరదాగా గడిపారు.

కబడ్డీ క్రీడాకారులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర - బనగానపల్లె: రాష్ట్రస్థాయికి మహిళా కబడ్డీ పోటీలకు ఎంపికైన క్రీడా కారులకు రూ.10 వేల విలువ చేసే క్రీడా దుస్తులను టిడిపి యువ నాయకులు పాతపాడు సంగు శంకేశ్వర్ రెడ్డి, మీరాపురం బత్తుల నారాయణరెడ్డిల సొంత నిధులతో పంపిణీ చేయడం జరిగింది. రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, బీసీ ఇందిరమ్మ దంపతుల ప్రోత్సాహంతో తమ వంతుగా క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేయడం జరిగిందని టిడిపి యువ నాయకులు సంకేశ్వర్ రెడ్డి నారాయణ రెడ్డిలు తెలిపారు. కబడ్డీ క్రీడా కోచ్ రామకృష్ణ, ఉపాధ్యాయులు దాతలైన శంకేశ్వర్ రెడ్డికి నారాయణ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

జమ్మి నగర్‌లో హెూలీ సంబరాలు

విశాలాంధ్ర - వెలుగోడు: వెలుగోడు జమ్మి నగర్ తండాలో హెూలీ పండుగ ఉత్సవాలు చాలా వైభవంగా జరుగాయి. రాత్రి హెూళీ దహనం తర్వాత హెూళీ పండుగ వేడుకలు మొదలు అయినాయి. తండాలో వేటలు కోసుకొని సంప్రదాయ పద్ధతిలో నృత్యం చేస్తూ ఒకరినొకరు రంగులు చల్లుకుంటూ ఆనందంతో నాట్యం చేస్తూ పాటలు పాడుతూ పిల్లలు, పెద్దలు, మహిళలు, వృద్ధులు అందరూ కలసి చాలా సంతోషంగా హెూళీ వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకలలో స్థానిక బంజారా నాయకుడు కె.నగేష్ నాయక్ నాగరాజు నాయక్, శంకర్ నాయక్, లలిత్ నాయక్, సచిన్ నాయక్, బద్దే నాయక్ అలాగే రాజా నాయక్, స్వామి నాయక్, రాము నాయక్ కుషి నాయక్ తద్దితరులు పాల్గోన్నారు.

రాయితీపై వ్యవసాయ పనిముట్లు

విశాలాంధ్ర - వెలుగోడు: వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా రైతులకు ఆధునిక వ్యవసాయ పరికరాల కోసం రైతు సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకుని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వెలుగోడు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ బ్యాటరీ స్ప్రేయర్లు, ఫుట్ స్ప్రేయర్లు, తైవాన్ స్ప్రేయర్లు, ట్రాక్టర్ దుక్కు దమ్ము సెట్లు, రోటోవేటర్లు, పవర్ వీడర్లు, పవర్ టిల్లర్లను 50 శాతం సబ్సిడీతో అందించనున్నట్లు చెప్పారు. 2024-25 సంవత్సరానికిగాను రైతులకు 50శాతం సబ్సిడీపై వ్యవసాయ పరికరాలను సరఫరా చేసేందుకు నిధులు మంజూరైనట్లు, జిల్లా నుండి రైతు సేవ కేంద్రాల వరకు వ్యవసాయ పనిముట్లు టార్గెట్ ఇవ్వడమైనదని తెలిపారు. గత ఐదేళ్లుగా వ్యవసాయశాఖ నుంచి సబ్సిడీ ద్వారా పరికరాలు పొందని సన్న, చిన్నకారు రైతులు అర్హులన్నారు. ఏపీ అగ్రోస్ ద్వారా వివిధ కంపెనీల నుండి వ్యవసాయ యంత్రాలు పనిముట్లు రైతులకు సప్లై చేస్తున్నారు, ఆసక్తిగల రైతులు వినియోగించుకోవాలని ఏఓ కోరారు. మరింత సమాచారం కొరకు స్థానిక రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించలన్నారు.

విశాఖ ఉక్కు పరిశ్రమపై కేంద్రం కపటి ప్రేమ

విశాలాంధ్ర - ఆదోని క్రైం: విశాఖ ఉక్కు పరిశ్రమపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాపోతే ప్రేమ చూపిస్తూ పరిశ్రమను ప్రైవేటీకరించడానికి కుటిలా ప్రయత్నాలు చేస్తున్నాయని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజయ్ బాబు అన్నారు. శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి రోడ్డులో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అజయ్ బాబు మాట్లాడుతూ ఉక్కు పరిశ్రమ కోసం కేంద్ర ప్రభుత్వం ప్యాకేజీ మాత్రమే ఇవ్వడం జరిగిందన్నారు. నష్టాల పేరుతో వాలంటరీ రిటైర్మెంట్ స్కీమ్ తీసుకొచ్చి కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తోందన్నారు.

అంకిరెడ్డిపల్లిలో.. తాగునీటి కష్టాలు

జలాలు అడుగంటడంతో పనిచేయని బోర్లు
ఆదుకొని అవుకు తాగునీటి పథకం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలో అతిపెద్ద గ్రామమైన అంకిరెడ్డిపల్లిలో తాగు నీటి ఎద్దడి ఏర్పడడంతో ప్రజలు తీవ్ర కష్టాలు పడుతున్నారు. గ్రామా నికి తాగునీటిని అందించే బోరుబా వులు కొన్ని ఖాళీ కాలికాగా మరికొన్ని అంతంత మాత్రమే పని చేస్తున్నాయి. దీంతో గుక్కెడు మంచినీటి కోసం గ్రామస్తులు పడరాని పాట్లు పడుతు న్నారు. అవుకు తాగునీటి పథకం ద్వారా సరఫరా అయ్యే నీరు ఏ మాత్రం దాహార్తిని తీర్చడం లేదు. ప్రధానంగా ఎస్సీ కాలనీ, కనకాద్రి పల్లి రోడ్డు వైపు కాలనీ, వడ్డెర కాలనీ, మిట్టమీద తదితర కాలనీలలో కుళాయిల ద్వారా త్రాగునీటి సరఫరా నిలిచిపోవడంతో తిప్పలు తప్పడం లేదు. ఆయా కాలనీ వాసులు మోటార్ సైకిల్ పై ఇతర ప్రాంతాలలోకి వెళ్లి తాగునీటిని తెచ్చుకుంటున్నారు. గ్రామానికి త్రాగునీటి అవసరాలను తీర్చే మదనంతపురం వైపు ఉన్న బోరు బావిలో నీరు తగ్గిపోవడంతో ఓవరేడ్ ట్యాంకు వరకు కాక సరఫరా కింది కాలనీ వరకు మాత్రమే సరఫరా అవుతున్నది. సాయిబాబా గుడి సమీపంలో ఉన్న బోరుబావి మోటర్ మరమతు గురికావడంతో నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తుతున్నది. గ్రామం చుట్టూ ఉన్న నాపరాతి గనులలో నీరు ఇతర అవసరాలకు గతంలో ప్రజలు ఉపయోగించేవారు గనులలో కూడా చుక్క నీరు లేకపోవడంతో సమస్య తీవ్రమవుతున్నది. అవుకు తాగునీటి పథకం ఉన్నప్పటికీ ప్రజల అవసరాలు తీరేంతగా నీరు సరఫరా కావడం లేదు. ట్రాక్టర్లు మోటార్ సైకిల్ పై త్రాగునీటిని తెచ్చుకుంటూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుని త్రాగునీటి ఎద్దడి ఏర్పడకుండా చూడాలని ఆయా కాలనీవాసులు కోరుతున్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేంత వరకు పోరాడుతాం : సీపీఐ

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు పోరాడుతామని సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు తెలిపారు. పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్ అధ్యక్షతన అర్జీదారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో సొంత ఇల్లు లేని పేదలు అనేకమంది ఒక్కొక్క ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా పేద ప్రజల సొంతింటి కల నెరవేరడం లేదని, గతంలో వైఎస్సార్ ప్రభుత్వం నివాసయోగ్యం కాని ప్రదేశాల్లో ఒక సెంటు చొప్పున ఇచ్చి, ఇల్లు నిర్మించలేదన్నారు. ఇప్పుడు టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చి గెలవడం జరిగింది ఆ హామీని నిలబెట్టుకోవాలన్నారు. సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నంద్యాలలో ఇంటింటికి తిరిగి ఇల్లులేని వారితో దరఖాస్తులను భర్తీ చేసి తహశీల్దార్‌కి ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుని పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు నివాస యోగ్యంగా ఉండే ప్రాంతాలలో ఇంటి పట్టాలు ఇచ్చి నిర్మాణానికి ఐదు లక్షల హౌసింగ్ లోన్లు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐగా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి.సుంకయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.సోమన్న, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యద ర్శులు భూమని శ్రీనివాసులు, డి.శ్రీనివాసులు, గోస్పాడు సిపిఐ కార్యదర్శి హరినాథ్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీదేవి మహిళా సంఘం పట్టణ కన్వీనర్ సుశీలమ్మతో పాటు అర్జీదారులు బాలాజీ కాంప్లెక్స్ సావిత్రి, విశ్వనగర్ పద్మావతి, నూనెపల్లె లక్ష్మీదేవి, ఏకలవ్య నగర్ సుశీలమ్మ, మారుతి నగర్ వరాలు, బద్రెల గ్రౌండ్ జ్యోతి, ప్రభుత్వ హాస్పిటల్ వెనుక సునీత, బీసీ కాలనీ కరిష్మా, సాయి బాబా నగర్ బి.సరస్వతి, నందమూరి నగర్ నాగమ్మ, సుంకులమ్మ వీధి, తెలుగు పేట బీబీ, తదితరలుఉ మహిళలు పాల్గొన్నారు.

గుండ్రేవుల నిర్మించి, కేసీ రైతులకు న్యాయం చేయండి

విశాలాంధ్ర - వెలుగోడు : గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మించి రాయలసీమ రైతాంగానికి న్యాయం చేయాలని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి నేడు అసెంబ్లీలో గల మెత్తారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము 2004లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అనంతపురం జిల్లాకు హెచ్ఎల్సి ద్వారా పది టీఎంసీలు ఇవ్వాలని ప్రతిపాదన ఉంది. కానీ అమలు చేయలేదు, రైతాంగానికి తీవ్ర అన్యాయం జరుగుతున్నందువల్ల, అప్పటి ప్రతిపక్షంలో ఉన్న తాము అధ్యక్షుడు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, పారుఖ్ ఆందోళన చేపట్టి పాదయాత్ర చేయడం జరిగింది. అప్పుడు జీవో నెంబర్ మూడు ప్రకటించి గుండ్రేవుల ప్రాజెక్టు మొదలు పెడతామన్నారు. కానీ మొదలు పెట్టక అటకెక్కించారు. దాని తర్వాత ముచ్చుమరి పనులు కూడా మొదలు పెట్టలేదు. 2014-19 మధ్యలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముచ్చుమర్రి పూర్తి చేసి, కేసీ కెనాల్‌కు వెయ్యి క్యూసెక్కులు ఇచ్చారని, కానీ కర్నూలు, కడప రైతాంగం 10 టిఎంసిల వాటా కోల్పోయామన్నారు. టెండర్ల దశ నుంచి ప్రారంభించక, ఒక గంప మట్టి కూడా ఎత్తలేదు. ఉమ్మడి రాష్ట్రంలో ఈ ప్రాజెక్టు పూర్తయి ఉంటే సమస్య వచ్చేది కాదన్నారు.

సమైక్యతకు అద్దంపట్టే హెూలీ పండుగ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : రంగుల పండుగ 'హెూలీ' సందర్భంగా టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ప్రజలందరికి హెూలీ శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా నెర వాడ దగ్గర ఉన్న ఆర్ఆర్ పరివార్ డాబా నందు ప్రవీణ్ కుమార్, సుధీర్ రెడ్డి, సునీల్ రెడ్డి వారి టీం ఏర్పాటు చేసిన హెూలీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ అందరూ ఐకమత్యంగా జరుపుకునే హెూలీ పండుగ మన జీవితాల్లో కొత్త రంగులు నింపాలని, ఈ రంగుల పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. వసంత కాలంలో మన ఆరోగ్యం కోసం నిర్వహించుకునే హెూలీ పండుగను రసాయనాలు ఉపయోగించి కలుషితం చేయవద్దని ఈ సందర్భంగా ప్రజలందరికీ ఫిరోజ్ విజ్ఞప్తి చేశారు. కుల మతాలక తీతంగా అన్ని వర్గాలు జరుపుకునే ఈ పండుగ సమైక్యతకు అద్దం పడుతుందని అభిప్రాయపడ్డారు. అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎన్ఎండి ఫిరోజ్ భరోసా ఇచ్చారు.

రజకుల అభివృద్ధికి తనవంతు కృషి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : రజకుల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తామని ఏపీ రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి అన్నారు. పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో జిల్లా రజక ఐక్య వేదిక ఆధ్వర్యంలో పలు రజక సంఘాల నాయకులు కలిసి కట్టుగా రజకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రెండు వేల మంది రజకులతో సంజీవనగర్ నుంచి రామకృష్ణ డిగ్రీ కళాశాల ఆడిటోరియం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రజక మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు బీసీ కార్పొరేషన్ ద్వారా కుట్టుమిషన్లను ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చి వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తామని, గత ప్రభుత్వం దోబిగాట్లకు ఐదు లక్షల మాత్రమే ఇచ్చేదని కానీ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పది లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు. నంద్యాలలో మాడ్రన్ దోబిగాట్లను ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వంలో 250యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తును ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. నంద్యాల జిల్లా రజక ఐక్యవేదిక అధ్యక్షులుగా సురేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ రజకుల అభివృద్ధికి కృషి చేస్తానని, రజకుల వృత్తిదారుల సమస్యలను పరిష్కారానికి ఐకమత్యంగా ఉండి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు శ్రీరాములు, నందవరం శ్రీనివాసులు, వెల్ఫేర్ కమిటీ మెంబర్స్ నాగరాజు, ట్రెజరర్‌లు రామకృష్ణ ,సిమెంట్ మద్దిలేటి, సీడ్స్ మద్దిలేటి పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలి

విశాలాంధ్ర - బనగానపల్లె: పట్టణంలో రహదారుల ట్రాఫిక్ నియంత్రణకు వ్యాపారస్తులు సహకరించాలని ఎర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై దుగ్గిరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు దుకాణదారులతో సీఐ ప్రవీణ్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులు పగలుపూట సరుకులను దించుకోవడం తరలించడం పూర్తిగా మానుకోవాలని రాత్రి సమయంలో మాత్రమే సరుకులను దించుకోవాలని సూచించారు. ట్రాఫిక్ సమస్య లేకుండా దుకాణదారులు సహకరించాలన్నారు.

లంబాడి మహిళల మధ్య ఎంపీ హెూలీ సంబరాలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : వసంతానికి స్వాగతం పలుకుతూ వచ్చిన ఈ రంగుల పండుగ హెూలీ వేడుకలను నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లంబాడి మహిళల మధ్య ఆనందంగా జరుపుకున్నారు. శుక్రవారం కల్లూరు మండలం బైరాపురం తాండ, గడివేముల మండలం ఎలికే తాండ, పైబోగుల, నంద్యాల మండలం అబాండంతాండ మహిళలకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హెూలీ వేడుకలను పురస్కరించుకొని చీరెలు పంపిణీ చేసి లంబాడి మహిళల మధ్య ఆనందోత్సవాల రంగుల పండుగ జరుపుకున్నారు. ఈ రంగుల పండుగ మీ జీవితాల్లో, కుటుంబాల్లో సంతోషాన్ని నింపాలని, అందరికి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. కొందరు లంబాడి మహిళలు ఎంపీ డాక్టర్ శబరికి ఫోన్ ద్వారా తమ సమస్యలు చెప్పుకోగా, మరికొందరు మహిళలు వీడియో కాల్ ద్వారా ఎంపీ శబరికి హెూలీ శుభాకాంక్షలు తెలిపి ఆనందంగా ముచ్చటించుకున్నారు. తన పార్లమెంట్ పరిధిలోని అన్ని తాండాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లంబాడి మహిళలకు హామీ ఇచ్చారు.

ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ: పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కార్యకర్తలు, అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. కేక్ ను కట్ చేయడంతో పాటు జనసేన పార్టీ జెండాను ఇరిగెల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ 11 సంవత్సరాల నుండి పోరాట పటిమ చేసిన జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నేడు పితాపురంలో జరగబోయే జనసేన జయకేతనం భారీ బహిరంగ సభలో తొలిసారి ఉత్సవం జరుగుతుందన్నారు. ఈ సభకు మహా కుంభమేళా రీతిలో అక్కడికి విచ్చేస్తున్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సభకు విచ్చేసిన ప్రతి ఒక్కరూ తమ ఇంటికి జాగ్రత్తగా చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ తాలూకా మైనార్టీ నాయకులు మాబు హుస్సేన్, సిరివెళ్ల మండల నాయకులు పెసరాయి చాంద్ బాష, ఉయ్యాలవాడ మండల నాయకులు దూదేకుల బాబు, రుద్రవరం నాయకులు డేవిడ్, ఆళ్లగడ్డ టౌన్ నాయకులు దాలు రత్నమయ్య రంగస్వామి, నాగేంద్ర, సాధక్, హుస్సేన్, దూదేకుల గురప్ప, ఇరిగెల, జనసేన పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నెరవాటి మల్టి స్పెషాలిటీ ఆస్పత్రి ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : పట్టణంలోని పద్మావతి నగర్ నందు నూతనంగా నిర్మించిన మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని మాజీ ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిలు శుక్రవారం ప్రారంభించారు. గత 20 ఏళ్లుగా నంద్యాల పట్టణంలోని గాంధీచౌక్ లో చెవి, ముక్కు, గొంతు వైద్యులు నెరవాటి వినోద్ కుమార్, సంతాన సాఫల్య చికిత్స నిపుణులు డాక్టర్ అరుణ కుమారిలు వైద్య సేవలు అందించనున్నారు. ప్రస్తుతం నూతన భవనం నిర్మాణం చేపట్టి అందులో నాలుగు ప్రధాన వైద్య విభాగాలు ఏర్పాటు చేసామన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ అరుణ కుమారిలు మాట్లాడుతూ నూతన అస్పత్రిలో ఔట్ పేషెంట్స్ విభాగం, డిజిటల్ ఎక్స్ రే, హార్మోన్ ల్యాబ్స్, అడ్వాన్సుడ్ థియేటర్లు 4 అందుబాటులో ఉన్నాయన్నారు. తాము నూతనంగా నిర్మించిన హాస్పిటల్లో చెవి, ముక్కు, గొంతు, సంతానలేమి వారికి ఇన్ ఫర్టిలిటీ, ఆర్థోపెడిక్ గైనిక్ విభాగాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిలు మాట్లాడుతూ నంద్యాలలో అత్యంత అధునాతనమైన వైద్య చికిత్సలు చేసేందుకు అందుబాటులోకి తెచ్చిన ఆసుపత్రి యాజమాన్యాన్ని అభినందించారు. పేద ప్రజలకు కూడా నాణ్యమైన వైద్యాన్ని అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త నెరవాటి సత్యనారాయణ, రామకృష్ణ విద్యా సంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణారెడ్డి, పలువురు పుర ప్రముఖులు కౌన్సిలర్లు, పలువురు పాల్గొన్నారు.

టీడీపీ రాష్ట్ర కార్యదర్శికి మాతృవియోగం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల రామేశ్వర్ రెడ్డి మాతృమూర్తి నంద్యాల రామక్క (84) గురువారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో రామక్క బాధ పడుతూ తుది శ్వాస వదిలారు. సమాచారం తెలిసిన నేతలు ఐవీ పక్కిరా రెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి, జయలక్ష్మి రెడ్డి, ఇటిక్యాల బాలి రెడ్డి, నంద్యాల ప్రసాద్, నాయుడు, రవి ప్రకాష్ రెడ్డి, కళ్యాణ్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి తదితరులు రామక్క పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తల కన్నీటి వీడ్కోలుతో రామక్క పార్థివ దేహానికి శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు.

అన్నప్రసాద పథకానికి విరాళం

విశాలాంధ్ర - శ్రీశైలం: శ్రీశైల మహా క్షేత్రంలో దేవస్థానం వారు నిర్వహిస్తున్న నిత్యాన్న ప్రసాద పథకానికి కర్నూలుకు చెందిన కె.సురేష్ ఒక లక్ష 116 రూపాయలు విరాళంగా అందించారు. ఈ విరాళాన్ని ఆలయ ఈవో జి.సాములుకి అందించగా దాతకు స్వామి అమ్మవాళ్ళు లడ్డు ప్రసాదాలు విరాళానికి సంబంధించిన రసీదు అందించి దాతను ప్రోత్సహించారు.

కనుల పండుగ్గా శ్రీలక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం

విశాలాంధ్ర - శిరివెళ్ల : వేద పండితుల మంత్రోచ్చ రణలు భక్తుల గోవింద నామాల మధ్య శిరివెళ్ల మండల కేంద్రంలో వెలసిన శ్రీదేవి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి కళ్యాణం కనుల పండువగా జరిగింది. అర్చకులు పవన్ శాస్త్రి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగిన స్వామివారి కళ్యాణ మహెూత్సవం తిలకించేందుకు వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం లో నిండిపోయింది. వెంకటాపురం గ్రామానికి చెందిన కొనుగోటి వెంకటరెడ్డి రాజేశ్వరి దంపతులు, శిరివెళ్ల గ్రామానికి చెందిన శ్రీధర్ దంపతులు ఇరువురు స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. అధిక సంఖ్యలో హాజరైన భక్తులతో పాటు దాదిరెడ్డి కుటుంబ సభ్యులు కళ్యాణ మహెూత్సవంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. నమో నారసింహం గోవిందాయ నమః అంటూ భక్తులు ఆధ్యాత్మిక వైభవంతో పరవశించిపోయారు.

వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని బెలుం గ్రామానికి చెందిన మెట్ట చిన్న రామయ్య (30) ఫినాయిల్ తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు సిఐ రమేష్ బాబు శుక్రవారం తెలిపారు. సీఐ వివరాల మేరకు చిన్న రామయ్య మద్యానికి బానిస అయ్యాడన్నారు. శుక్రవారం ఉదయం మద్యానికి రూ.500లు కావాలని భార్య శోభాను అడిగా దన్నారు. ఆమె డబ్బులు లేవని చెప్పి కూలి పనికి వెళ్లిందని, దీంతో చిన్న రామయ్య ఇంట్లోనే ఫినాయిల్ తాగి మరణించాడన్నారు. శోభ ఇంటికి చూసేటప్పటికి అప్పటికే చిన్నరామయ్య మృతి చెందాడన్నారు. శోభ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

కారు బోల్తా..

విశాలాంధ్ర -చాగలమర్రి: మండలంలోని మద్దూరు మెట్ట సమీపంలో 40 వ జాతీయ రహదారి పై కారు బోల్తాపడి ఒకరు గాయపడ్డ సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. తెలంగాణ రాష్ట్రం అలంపూరుకు చెందిన కుటుంబ సభ్యులు తిరుపతికి కారులో వెలుతుండగా మద్దూరు మెట్ట సమీపంలో 40 వ జాతీయ రహదారిపై అదుపు తప్పి బోల్తా పడి సమీపంలోని పొలాల్లోకి దూసుకెళ్ళింది. ఈ ప్రమాదంలో జయమ్మ అనే మహిళ గాయపడింది. గాయపడ్డ జయమ్మను టోల్ ప్లాజా అంబులెన్స్‌లో ఆళ్ళగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ కోరారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో నేను సైబర్ స్మార్ట్ కార్యక్రమంపై ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. నేను సైబర్ స్మార్ట్ కార్యక్రమంపై వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలలో పోలీసు అధికారులు జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యా సంస్థలు, పాఠశాలలు, కళాశాలలో, పట్టణాలు, గ్రామాలలో అవగా హన కల్పిస్తున్నారు. సైబర్ నేరాల బారిన పడ కూడదని కరపత్రాలు, లఘు చిత్రాలతో వివిధ కళాశాలలు, పాఠశాలలు, పట్టణాలు, గ్రామాలలో ప్రజలకు, విద్యార్థులకు పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. డిజిటల్ అరెస్టు, జాబ్ ఫ్రాడ్స్, కెవైసి మరియు ఓటిపి మోసాలు, పెట్టుబడి మోసాలు, కోరియర్ ఫ్రాడ్స్, ఆధార్ కార్డు, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు బ్లాక్ అయిందని, లింకు వస్తుంది క్లిక్ చేయాలని, ఇన్వెస్ట్ మెంట్స్ ఫ్రాడ్స్, తెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దని, తెలియని లింకులపై క్లిక్ చేయరాదని తెలియజేస్తున్నారు. కర్నూలు, ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ల పరిధులలోని జిల్లా వ్యాప్తంగా ఉన్న 38 పోలీసు స్టేషన్ పరిధులలో ఇప్పటివరకు 485 తాను సైబర్ స్మార్ట్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాలలో 48,600 మందికి సైబర్ నేరాల బారిన పడకూడదని అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే గంటలోపే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నెంబర్ 1930కి ఫిర్యాదు చేస్తే తప్పక న్యాయం జరుగుతుందన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ పోలీసు అధికారులను సంప్రదించి సైబర్ నేరం జరిగిన వివరాలను తెలియజేయాలన్నారు.

ఈ నెల 17న రాష్ట్ర వ్యాప్త ఆందోళన జయప్రదం చేయండి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం మెగా డీఎస్సీకి వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని రాష్ట్ర బడ్జెట్ సవరించి నిరుద్యోగ భృతి కి నిధులు కేటాయిం చాలని ఏఐవైఎఫ్ అద్వర్యంలో ఈ నెల 17న రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ఆందోళన జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శుక్రవారం సీఆర్ భవన్‌లో ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు నాగ రాజు, బీసన్నతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూటమి నాయకులు మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే మొట్టమొదటి సంతకం డీఎస్సీ నోటిఫికేషన్ పైన చేస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టి దాదాపు సంవత్సరం కావస్తా ఉన్న డీఎస్సీ పైన సంతకం చేసినా నోటిఫికేషన్ ఇవ్వలేద న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది డిఎస్సి అభ్యర్థులు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నార న్నారు. 2018 తర్వాత ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ కూడా లేకపోవడంతో కూటమి ప్రభుత్వం పై ఎంతో ఆశతో ఎదురుచూస్తూ ఉంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారి ఆశలపై నీళ్లు చల్లి కాలయాపన చేస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డీఎస్సీ నోటిఫికేషన్ కోసం రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు ఆందోళన చేస్తే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 2025 జూన్ స్కూల్ రీఓపెన్ అయ్యే నాటికి కొత్త ఉపాధ్యాయులు స్కూల్లో ఉంటారని చిలక పలుకుతున్నారని మార్చి నెల 14వ తేదీ వచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వకపోతే ఏ ప్రతిపాదికన జూన్ కల్లా టీచర్ ఎంపిక పూర్తి అవు తుందన్నారు. ఇప్పటికైనా కూటమి నాయకులు మాట లతో కలయాపన చేయకుండా వెంటనే డీఎస్సీ నోటిఫి కేషన్ విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాల న్నారు. మార్చి 17న కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాల యం ముందు మహాధర్నాలో అధిక సంఖ్యలో డిఎస్సీ అభ్యర్థులు నిరుద్యోగులు యువతి యువకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నగర నాయకులు అఖిల్, మునిస్వామి, కాశి, కుమారు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఒంటిపూట బడులు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: పాఠశాలలకు ఒంటి పూట బడులు ఈ నెల 15 తారీకు నుంచి 23 తారీకు నిర్వహించాలని అకడమిక్ క్యాలెండర్ 2024- 25 ప్రకారము జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ యజమాన్యంలోని ప్రాథమిక, ప్రాధమికోన్నంత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.సామెల్ పాల్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 7:45 నుండి 12:30 వరకు పాఠశాల నిర్వహించాలని వారు ఆదేశించారు. పదో తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాలున్న పాఠశాలలు మాత్రం మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పాఠశాలలు నిర్వహించాలన్నారు. ఎండ తీవ్రత దృశ్య గ్రామ పంచాయతీ, ఆర్డబ్ల్యూఎస్ సహకారంతో తాగునీటి వసతి పాఠశాలలో ఏర్పాటు చేసుకోవాలని, విద్య ఆరోగ్యశాఖ వారి సహకారంతో ఓఆర్ఎస్ ప్యాకెట్లు పాఠశాలలో అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. పాఠశాల సమయం ముగించిన తర్వాత మిడ్‌డే మీల్స్ విద్యార్థులకు వడ్డించాలని, జిల్లాలోని విద్యాశాఖ అధికారులు, మండల విద్యాధి కారులు తమ పరిధిలోని పాఠశాలను పర్యవేక్షించి విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ప్రధానోపాధ్యాయులు తగిన ఏర్పాట్లు చేసుకునేటట్లు నిర్ధారించుకోవాలి వారు సూచించారు.

విశాఖ ఉక్కు పరిశ్రమపై కేంద్రానిది కపట ప్రేమ

విశాలాంధ్ర - ఆదోని క్రైం: విశాఖ ఉక్కు పరిశ్రమపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాపోతే ప్రేమ చూపిస్తూ పరిశ్రమను ప్రైవేటీకరించడానికి కుటిలా ప్రయత్నాలు చేస్తున్నాయని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజయ్ బాబు అన్నారు. శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి రోడ్డులో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అజయ్ బాబు మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం కేంద్ర ప్రభుత్వం ప్యాకేజీ మాత్రమే ఇవ్వడం జరిగిందని, విశాఖ ఉక్కు పరిశ్రమ నష్టాల పేరుతో వాలంటరీ రిటైర్మెంట్ స్కీమ్ తీసుకొచ్చి కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి పట్టణ కార్యదర్శి వెంకన్న, జిల్లా సమితి సభ్యులు కల్లుబావి రాజు, ఉసేని, షేక్షావలి, ఫర్టిలైజర్ హమాలి సంఘం నాయకులు దేవా, నరసింహులు, ఈరన్న, శ్రీరాములు, హనుమంతు, నాగరాజు, సిద్ధరామయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభకు పుస్తకాల బహుమానం

విశాలాంధ్ర - ఆదోని: తెలుగులో ఉత్తమ పఠనం, ఉత్తమ లేఖ నంలో ప్రతిభ కనబ రిచిన నెహ్రూ మెమోరి యల్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు కథల పుస్తకాలను బహుమానంగా ఇవ్వడం జరిగిందని రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు కలం ప్రహల్లాద తెలిపారు. శుక్రవారం ఆయన విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలను బహుమానంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక విలువలతో కూడిన పుస్తకాలను అధ్యయనం చేయాలన్నారు. పాఠశాలలో పదో తరగతిలో 370 మంది విద్యార్థుల్లో 20 మంది విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరచినట్లు తెలిపారు.

మునిసిపల్ కార్మికులు ఏఐటీయూసీలో చేరిక

విశాలాంధ్ర - కర్నూలు : 15వ డివిజన్ పరిధిలోని మునిసిపల్ కార్మికులు శుక్రవారం ఏఐటీయూసీలో చేరారు. ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పులగం మద్దిలేటి, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు మాణిక్యం, కుమార్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మునెప్ప, నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్‌ల సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా కార్మికులు వాసుదేవరావు, అనిల్, రాజు, పరుశురాములు మాట్లాడుతూ కర్నూలు మునిసిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ఏఐటీయూసీ చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులము అయినామన్నారు. రాష్ట్రప్రభుత్వం మునిసిపల్ కార్మికుల సమస్యలపై అనుసరిస్తున్న విధానాలపై నిరంతరం పోరాటాలు చేస్తున్నారని, అవుట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.36 వేలు ఇవ్వాలని, ఉద్యోగభద్రత, కల్పించాలని, కార్మికులపై పని భారాన్ని తగ్గించాలని, అనేక పోరాటాలు చేస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షులు బి.వెంకటేష్, నగర ఉప ప్రధాన కార్యదర్శి రామాం జనేయులు, ఆటో సంఘం నాయకులు ఈశ్వర్, కృష్ణారెడ్డి, భవననిర్మాణ సంఘం నాయకులు నల్లన్న,కృష్ణ, బతకన్నలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

విశాలాంధ్ర - ఆదోని రూరల్: మండలంలోని కుప్పగల్ గ్రామానికి చెందిన కురుబ ఈరన్న దంపతులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తల్లిదండ్రులను కోల్పోయి అనాధగా మిగిలిన చిన్నారిని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, టిడిపి సీనియర్ నాయకులు సూరం భాస్కర్ రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి చిన్నారికి ఆర్థిక సహాయం అందే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. చిన్నారి చదువుకో ఎన్టీఆర్ ట్రస్ట్ పాఠశాల ద్వారా విద్యను అందించే విధంగా పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. చిన్నారికి ఆర్థిక సాయం అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో సొదీ రావుఫ్,రామచంద్ర, రాముడు, గోపాల్ రెడ్డి, బుద్ధారెడ్డి, మదిరి శ్రీనివాసులు, షాషావలి, మల్లేశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కుకి సొంత గనులు కేటాయించాలి : కార్మికసంఘాలు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ ఆలోచన విరమించుకోవాలని, ప్రభుత్వమే సొంత గనులు ఏర్పాటు చేయాలని కార్మికసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం కార్మికసంఘాల రాష్ట్ర సమితి పిలుపు మేరకు కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేశారు. ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, సీఐటీయూ ఓల్డ్ సిటీ కార్యదర్శి విజయ్ అధ్యక్షతన ధర్నా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి బి.రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ అంజిబాబు, ఏఐయూటీయూసీ జిల్లా కార్యదర్శి ఎం.నాగన్న, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు బతకన్న, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు హాజరై ప్రసంగించారు. ఈ ధర్నా నుద్దేశించి వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం విశాఖ ఉక్కుఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేయాలనే ఆలోచనను విరమించుకోవాలన్నారు. విశాఖ ఉక్కు కొరకు కేటాయించినటువంటి 1150 కోట్లను విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ అప్పుల కోసం, జీఎస్టీ చెల్లించడానికి అని చెప్పడం ఎంతో బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసినటువంటి నిధులను విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ అభివృద్ధి కోసం ఖర్చు పెట్టాలన్నారు. పెండింగ్లో ఉన్న కార్మికుల జీతాలు చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు కార్మికుల కార్మికులను తొలగించేందుకు, వాలంటరీ రిటైర్మెంట్ ఇప్పించేందుకు రంగం సిద్ధం చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపుతామని, సొంత గనుల కేటాయిస్తామని స్పష్టమైనటువంటి ప్రకటన చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ప్రెసిడెంట్ బి. వెంకటేష్, నగర ఉప ప్రధాన కార్యదర్శి టి.రామాంజనేయులు, ఎ.ఈశ్వర్, ఆర్.కృష్ణారెడ్డి, మల్లన్న, పురుషోత్తం, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ, నగర కార్యదర్శి సాయిబాబా, నాగేశ్వరరావు, కృష్ణ, మహమ్మద్ రఫీక్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

గద్దెరాళ్ల మారెమ్మ అవ్వ జాతరలో మందే 'విందు'లా మారునుందా..

విశాలాంధ్ర - దేవనకొండ: జిల్లాలోని దేవనకొండ మండల గద్దెరాళ్ల మారెమ్మ దేవర మూడేళ్లకోసారి జరుగుతుంది. ఈ జాతర ఉత్సవం సమీపిస్తున్న నేప థ్యంలో అక్రమ మద్యం వ్యాపారం ఊపందు కుంటోంది. గ్రామాల్లో ఇప్పటికే కర్ణాటక నుంచి పెద్ద ఎత్తున టెట్రా ప్యాకెట్ల మద్యం నిల్వ చేసినట్లు సమాచారం. పల్లెల్లో వీధి చివరి వరకూ టెట్రా ప్యాకెట్లు చేరుకో వడంతో, ఉత్సవం రోజున మద్యం మత్తు ఏ స్థాయికి చేరుతుందో అనే ఆందోళన వ్యక్తమవుతోంది. గత జాతర సందర్భంలో ఇదే పరిస్థితి నెలకొంది. ఎక్సైజ్, పోలీస్ శాఖలు కేవలం కనుబొమ్మలెత్తి చూసి వెళ్ళిపోయాయని, నిజంగా మద్యం మాఫియాపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ప్రాంతం కర్ణాటక సరిహద్దు కావడంతో తక్కువ ధర మద్యం ట్రక్కులు, ఆటోలు, ద్విచక్ర వాహనాల ద్వారా రహస్యంగా తరలించ బడుతోందని, ముఖ్యం గా రాత్రి వేళల్లో పెద్ద ఎత్తున సరఫరా జరుగు తోందని విశ్వస నీయ వర్గాల సమా చారం. మూ డేళ్ల కోసారి జరిగే ఈ జాతర ఉత్సవం సందర్భంగా, పండగ హంగులను మద్యం వ్యాపారులు తమ లాభాల వేదికగా మార్చుకున్నారు. ప్రజలు దేవర ఉత్సవంలో భక్తిశ్రద్ధలతో పాల్గొనాల్సిన ఉండగా, మద్యం మత్తు లో ఆలయ ప్రాంగణం నుంచి వీధుల వరకు అనా గరిక దృశ్యాలు కనిపించేలా మారుతోంది. పల్లెల్లో మద్యం నిల్వలను దాచిపెట్టి, ఉత్సవం రోజున ఒక్కసారిగా మార్కెట్లోకి విడుదల చేసే వ్యూహం మద్యం మాఫియా అమలు చేస్తోందని స్థానికులు చెబుతున్నారు. పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు చిన్నచిన్న దాడులు నిర్వహిస్తున్నప్పటికి, అసలు మద్యం నిల్వలను పట్టుకోవడంలో విఫలమయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు. గత జాతరలో ఇలాంటి దుస్థితి నెలకొనగా, ఈసారి కూడా అలాగే జరుగుతుందనే ఊహాగానాలు బలంగా వినిపిస్తోంది. ముందస్తు చర్యలు తీసుకోకపోతే, ఈ మూడేళ్లకోసారి భక్తిపా రవశ్యంతో జరిగే జాతర మద్యం ముత్తుతో ముగుస్తుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం, పోలీసులు, ఎక్సైజ్ శాఖ ఈసారి ఎంతవరకు కఠినంగా వ్యవహరిస్తాయో చూడాల్సిందే. లేనిపక్షంలో వచ్చే జాతరకు ఇదే పరిస్థితి కొనసాగుతుందని, అక్రమ మద్యం వ్యాపారం రోజురోజుకూ పెరిగిపోతుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

చేతిరాతను మార్చే వాడు గురు బ్రహ్మ

విశాలాంధ్ర - గోనెగండ్ల: మహాత్మా గాంధీ చెప్పిన ప్రకారం నుదిటి రాత రాసేవాడు బ్రహ్మ అయితే చేతి రాతను మార్చేవాడు గురు బ్రహ్మ అని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ షాహిన్ పర్వీన్ అన్నారు. శుక్రవారం గోనెగండ్ల మండల పరిధిలోని గాజులదిన్నె గ్రామంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ నందు ఈరోజు జరిగిన ఉచిత హ్యాండ్ రైటింగ్ ప్రోగ్రాంలో ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ షాహిన్ పర్వీన్ మాట్లా డుతూ పిల్లలు చేతిరాతను మార్చుకుంటే వారి భవిష్యత్తును మార్చు కున్నట్లే నని, పిల్లవాడు కేవలం చదువుకే పరిమితం కాకుండా వారి చేతిరాతను మార్చుకోవాల్సిన అవసరం చాలా ఉందని తెలిపారు. వాటి వల్ల ఉపయోగాలు చాలా ఉన్నయని తెలుపుతూ ఈ సందర్భంగా వారి పాఠశాలలో లుసిడా హ్యాండ్ రైటింగ్ ట్రైనర్ ఎస్.రాజశేఖర్ పిల్లల చేతిరాతను ఒక్క రోజులోనే చక్కటి రాతను నేర్పించాడనీ, ఒక్క రోజులోనే చక్కటి హ్యాండ్ రైటింగ్ నేర్పడం పాఠశాల యాజ మాన్యంకు చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు.

ఎస్సెస్సీ పరీక్షల విధులు మినహాయించాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ఈ నెల 17 నుంచి జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షల పర్యవేక్షణ ఇన్విజి లేటర్ విధుల నుంచి దీర్ఘకాలిక వ్యాధిగ్ర స్తులు, గర్భిణీలు బాలింతలు, దివ్యాంగులు, పదవి విరమణ దగ్గర పడ్డ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్, అకాడమిక్ కమిటీ సభ్యులు మహదేవప్ప డిమాండ్ చేశారు. శుక్రవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో మండల విద్యాధికారి శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎస్టియు జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎంసి సుంకన్న మీడియాతో మాట్లాడుతూ సంబంధించిన సమస్యపై ఉన్నత స్థాయి అధికారులు దృష్టి సారించి అధిక వేడిమి నుంచి ఉపశమనం కల్పించాలని కోరారు. సాను కులంగా స్పందించిన మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులుపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తానని భరోసా ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు చింతకుంట రామకృష్ణ, సుధాకర్ బాబు, సూర్యుడు, అబ్దుల్ నబీ, చిరంజీవి, ప్రబన్న, నాగ భూషణం, కాంతా రావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు

విశాలాంధ్ర - కర్నూలు : జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు హెూలీ పండుగ సందర్భంగా జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో పోలీసు అధికారులు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. కర్నూలు, ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు సబ్ డివిజన్లలలోని సమస్యాత్మక ప్రాంతాలలో డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఉంచారు. నేరాల నియంత్రణ, ఆయా ప్రదేశాలలో డ్రోన్ల సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి చర్యలు చేపట్టారు. ఈ సంధర్భంగా ఆదోని రెండవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో ఫ్యాక్షన్ జోన్ సీఐ వై.పవన్‌కుమార్ , పోలీసు సిబ్బందితో కలిసి డ్రోన్ల కెమెరాలతో పటిష్ట నిఘా ఉంచారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

మంచి నీళ్లవ్వని నగరపాలక సంస్థ

విశాలాంధ్ర - కర్నూలు: నగరంలో నగరపాలక సంస్థ పాలన చూస్తుంటే ఆశ్చర్యం వేస్తుందని, బాగా పన్నులు కట్టే ఎన్ఆర్ పేట ,కొత్తపేట నర్సింగరావుపేట లాంటి ప్రాంతంలో తాగడానికి మంచినీళ్ల కోసం కటకటాలాడాల్సిన పరిస్థితి వచ్చిందంటే నగరపాలక సంస్థ పాలన ఎలా ఉందో చాలా స్పష్టంగా అర్థం అవుతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారానికై సీపీఐ(ఎం) చేపట్టిన ప్రజా చైతన్య యాత్రను ఆయన శుక్రవారం రోజా ప్రాంతంలో ప్రారంభిస్తూ మాట్లాడారు. సీపీఐ(ఎం) ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం.రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రజల దగ్గరికి వెళ్లి ప్రజా సమస్యలు అడుగుతుంటే ప్రజలు కన్నీరు మున్నీరు అవుతున్నారని, సొంత ఇంటిలో ఉండి అద్దె ఇంటిలో ఉన్నట్లు ఉందని ప్రజలు వాపోతున్నారని ఆయన తెలిపారు. జగన్మోహన్ రెడ్డిని ఉదయం లేచినప్పటి నుండి సాయంత్రం దాకా విమర్శలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో ఇంటి పన్నులు పెంచుతూ జగన్ తీసుకొని వచ్చిన జీవోలను ఎందుకు రద్దు చేయలేదని ఆయన సవాలు చేశారు. జగన్ పరిపాలన చేస్తున్నాడా చంద్రబాబు నాయుడు పరిపాలన చేస్తున్నాడా, అర్థం కాని పరిస్థితిలో ఉందని ఆయన తెలిపారు. నిజంగా చంద్రబాబు నాయుడు పరిపాలన చేస్తుంటే జగన్ చేసిన చట్టాలు జగన్ వేసిన భారాలు తగ్గించాలన్నారు. ఆలా తగ్గిస్తానని చెప్పిన మాట ఎక్కడికి వెళ్లిందని ఆయన తెలిపారు. నగరపాలక సంస్థకు రెగ్యులర్‌గా మిస్‌కాకుండా పన్నులు కట్టే మధ్య తరగతి ప్రజలు ఉన్న ప్రాంతాల్లో త్రాగునీటికి కటకటాలాడుతు న్నారంటే నగరపాలక సంస్థ పాలన ఎలా ఉందో అర్థం అవుతుందని పన్నులు వసూలు చేయడానికి పెట్టే శ్రద్ధ ప్రజల కనీస అవసరాలు తీర్చడంలో ఏ మాత్రం కనపరచడం లేదని ఆయన ఘాటుగా విమర్శించారు. ఒకవైపు విద్యుత్ భారాలు మరోవైపు ఇంటి పన్నుల భారారు భరించలేక ప్రజలు సతమతమవుతున్నారన్నారు. సీపీఐ(ఎ) నగర నాయకులు అబ్దుల్లా, రామకృష్ణ, మదిలేటి, మహేష్ చెన్నయ్య పాల్గొన్నారు.

ఘనంగా చెన్న సోమేశ్వర స్వామి రథోత్సవం

విశాలాంధ్ర - సి.బెళగల్: హర హర మహాదేవ శంభో శంకర అంటూ వేలాది భక్తుల హర్ష ధ్వనాల మధ్య స్వయంభూగా వెలసిన శ్రీ చెన్న సోమేశ్వర స్వామి రథోత్సవం వేలాదిమంది భక్తుల మధ్య గురువారం రాత్రితెల్లవారితేశుక్రవారం తెల్ల వారు జామున భక్తులకు కన్నుల పండగ కమనీ యంగా రథోత్సవం ముగిసింది. వారం రోజుల పాటు జరిగిన రథోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించి గురువారం రాత్రి తెల్లవారితే శుక్రవారం జరిగిన స్వామివారి రథోత్సవంకు కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర తదితర సుదూర ప్రాంతాల నుండి హాజరైన భక్తులు శివనామస్మరణ చేస్తూ రథోత్సవ వేడుకలను ముగించారు. మొదట స్వామి వారికి కుంభం కడవను భారీ ఊరేగింపుగా స్వామి వారి చెంతకు చేర్చి స్వామివారి రథోత్సవం కు బలి తదితర కార్యక్రమాలు అలాగే నిత్య హెూమ పూజలు నిర్వహిం చారు. రథోత్సవం ముందు కాముడీ దహనం, పాము దహన బాణ సంచా కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. స్వామివారి ముందు మొక్కుబడిగా నిర్వ హించిన తోలుబొమ్మలాట, చింతామణి నాటకాలను భక్తులు ఆసక్తిగా తిలకించారు. స్వామివారితోత్సవ సంద ర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోడుమూరు సిఐ తబ్రేజ్, సి.బెళగల్ ఎస్సై తిమ్మారెడ్డి పోలీసు సిబ్బందితో కలిసి భారీ బందోబస్తు నిర్వహించారు.

పట్టణంలో నిఘా నేత్రాల పర్యవేక్షణ

విశాలాంధ్ర -వెల్దుర్తి: పట్టణం నిఘానేత్రాల పర్యవేక్షణలో ఉన్నట్లు ఎస్సై బి.అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ పట్టణం, హైవే పట్టణం మొత్తం సీసీ కెమెరాల పర్యవేక్షణలో నిఘా నేత్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. దీంతో పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా. నిఘా నేత్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిఘా నేత్రాల ద్వారా ట్రాఫిక్ నియంత్రణ పట్టణంలోని పురవీధుల గుండా ఎక్కడ కూడా నేరాలకు పాల్పడకుండా పర్యవేక్షించడం కోసమే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాత్రి వేళలో గస్తీలను పెంచి నేరాలకు పాల్పడకుండా అవగాహన కల్పించడంతోపాటు నిఘా నేత్రాలు మనకెంతో తోడ్పాటు అవుతాయని వెల్లడించారు. కర్నూల్ వైపు హనుమాన్ జంక్షన్ వద్ద నాలుగు కెమెరాలు ఏర్పాటు చేశామని, అదేవిధంగా పాత బస్టాండ్, ప్రభుత్వ వైద్యశాల నందు. రామలకోట రోడ్డు నందు ఏర్పాటుచేసినట్లు,నిఘా నేత్రాల వలన బైకు దొంగతనాలు, ట్రాఫిక్ నియంత్రణ, జేబుదొంగలు, ఆకతాయిలపైనిగా,లాండ్ ఆర్డర్ అదుపులో ఉంచేందుకు నిఘా నేత్రాలు ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

అంకిరెడ్డిపల్లిలో.. తాగునీటి కష్టాలు

జలాలు అడుగంటడంతో పనిచేయని బోర్లు
ఆదుకొని అవుకు తాగునీటి పథకం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలో అతిపెద్ద గ్రామమైన అంకిరెడ్డిపల్లిలో తాగు నీటి ఎద్దడి ఏర్పడడంతో ప్రజలు తీవ్ర కష్టాలు పడుతున్నారు. గ్రామా నికి తాగునీటిని అందించే బోరుబా వులు కొన్ని ఖాళీ కాలికాగా మరికొన్ని అంతంత మాత్రమే పని చేస్తున్నాయి. దీంతో గుక్కెడు మంచినీటి కోసం గ్రామస్తులు పడరాని పాట్లు పడుతు న్నారు. అవుకు తాగునీటి పథకం ద్వారా సరఫరా అయ్యే నీరు ఏ మాత్రం దాహార్తిని తీర్చడం లేదు. ప్రధానంగా ఎస్సీ కాలనీ, కనకాద్రి పల్లి రోడ్డు వైపు కాలనీ, వడ్డెర కాలనీ, మిట్టమీద తదితర కాలనీలలో కుళాయిల ద్వారా త్రాగునీటి సరఫరా నిలిచిపోవడంతో తిప్పలు తప్పడం లేదు. ఆయా కాలనీ వాసులు మోటార్ సైకిల్ పై ఇతర ప్రాంతాలలోకి వెళ్లి తాగునీటిని తెచ్చుకుంటున్నారు. గ్రామానికి త్రాగునీటి అవసరాలను తీర్చే మదనంతపురం వైపు ఉన్న బోరు బావిలో నీరు తగ్గిపోవడంతో ఓవరేడ్ ట్యాంకు వరకు కాక సరఫరా కింది కాలనీ వరకు మాత్రమే సరఫరా అవు తున్నది. సాయిబాబా గుడి సమీ పంలో ఉన్న బోరుబావి మోటర్ మరమతు గురి కావడంతో నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తుతున్నది. గ్రామం చుట్టూ ఉన్న నాపరాతి గనులలో నీరు ఇతర అవసరాలకు గతంలో ప్రజలు ఉపయోగించేవారు గనులలో కూడా చుక్క నీరు లేకపో వడంతో సమస్య తీవ్రమవుతున్నది. అవుకు తాగునీటి పథకం ఉన్నప్పటికీ ప్రజల అవసరాలు తీరేంతగా నీరు సరఫరా కావడం లేదు. ట్రాక్టర్లు మోటార్ సైకిల్ పై త్రాగునీటిని తెచ్చుకుంటూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుని త్రాగునీటి ఎద్దడి ఏర్పడకుండా చూడాలని ఆయా కాలనీవాసులు కోరుతున్నారు.

ఈ నెల 17న రాష్ట్ర వ్యాప్త ఆందోళన జయప్రదం చేయండి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం మెగా డీఎస్సీకి వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని రాష్ట్ర బడ్జెట్ సవరించి నిరుద్యోగ భృతి కి నిధులు కేటాయిం చాలని ఏఐవైఎఫ్ ఆద్వర్యంలో ఈ నెల 17న రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ఆందోళన జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శుక్రవారం సీఆర్ భవన్‌లో ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు నాగ రాజు, బీసన్నతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూటమి నాయకులు మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే మొట్టమొదటి సంతకం డీఎస్సీ నోటిఫికేషన్ పైన చేస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టి దాదాపు సంవత్సరం కావస్తా ఉన్న డీఎస్సీ పైన సంతకం చేసినా నోటిఫికేషన్ ఇవ్వలేద న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది డిఎస్సి అభ్యర్థులు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నార న్నారు. 2018 తర్వాత ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ కూడా లేకపోవడంతో కూటమి ప్రభుత్వం పై ఎంతో ఆశతో ఎదురుచూస్తూ ఉంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారి ఆశలపై నీళ్లు చల్లి కాలయాపన చేస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డీఎస్సీ నోటిఫికేషన్ కోసం రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు ఆందోళన చేస్తే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 2025 జూన్ స్కూల్ రీఓపెన్ అయ్యే నాటికి కొత్త ఉపాధ్యాయులు స్కూల్లో ఉంటారని చిలక పలుకుతున్నారని మార్చి నెల 14వ తేదీ వచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వకపోతే ఏ ప్రతిపాదికన జూన్ కల్లా టీచర్ ఎంపిక పూర్తి అవు తుందన్నారు. ఇప్పటికైనా కూటమి నాయకులు మాట లతో కలయాపన చేయకుండా వెంటనే డీఎస్సీ నోటిఫి కేషన్ విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాల న్నారు. మార్చి 17న కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాల యం ముందు మహాధర్నాలో అధిక సంఖ్యలో డిఎస్సీ అభ్యర్థులు నిరుద్యోగులు యువతి యువకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నగర నాయకులు అఖిల్, మునిస్వామి, కాశి, కుమారు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఒంటిపూట బడులు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: పాఠశాలలకు ఒంటి పూట బడులు ఈ నెల 15 తారీకు నుంచి 23 తారీకు నిర్వహించాలని అకడమిక్ క్యాలెండర్ 2024- 25 ప్రకారము జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ యజమాన్యంలోని ప్రాథమిక, ప్రాధమికోన్నంత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.సామెల్ పాల్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 7:45 నుండి 12:30 వరకు పాఠశాల నిర్వహించాలని వారు ఆదేశించారు. పదో తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాలున్న పాఠశాలలు మాత్రం మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పాఠశాలలు నిర్వహించాలన్నారు. ఎండ తీవ్రత దృశ్య గ్రామ పంచాయతీ, ఆర్డబ్ల్యూఎస్ సహకారంతో తాగునీటి వసతి పాఠశాలలో ఏర్పాటు చేసుకోవాలని, విద్య ఆరోగ్యశాఖ వారి సహకారంతో ఓఆర్ఎస్ ప్యాకెట్లు పాఠశాలలో అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. పాఠశాల సమయం ముగించిన తర్వాత మిడ్‌డే మీల్స్ విద్యార్థులకు వడ్డించాలని, జిల్లాలోని విద్యాశాఖ అధికారులు, మండల విద్యాధి కారులు తమ పరిధిలోని పాఠశాలను పర్యవేక్షించి విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ప్రధానోపాధ్యాయులు తగిన ఏర్పాట్లు చేసుకునేటట్లు నిర్ధారించుకోవాలి వారు సూచించారు.

విశాఖ ఉక్కు పరిశ్రమపై కేంద్రానిది కపట ప్రేమ

విశాలాంధ్ర - ఆదోని క్రైం: విశాఖ ఉక్కు పరిశ్రమపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాపోతే ప్రేమ చూపిస్తూ పరిశ్రమను ప్రైవేటీకరించడానికి కుటిలా ప్రయత్నాలు చేస్తున్నాయని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజయ్ బాబు అన్నారు. శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి రోడ్డులో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అజయ్ బాబు మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం కేంద్ర ప్రభుత్వం ప్యాకేజీ మాత్రమే ఇవ్వడం జరిగిందని, విశాఖ ఉక్కు పరిశ్రమ నష్టాల పేరుతో వాలంటరీ రిటైర్మెంట్ స్కీమ్ తీసుకొచ్చి కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి పట్టణ కార్యదర్శి వెంకన్న, జిల్లా సమితి సభ్యులు కల్లుబావి రాజు, ఉసేని, షేక్షావలి, ఫర్టిలైజర్ హమాలి సంఘం నాయకులు దేవా, నరసింహులు, ఈరన్న, శ్రీరాములు, హనుమంతు, నాగరాజు, సిద్ధరామయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ రాష్ట్ర కార్యదర్శికి మాతృవియోగం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల రామేశ్వర్ రెడ్డి మాతృమూర్తి నంద్యాల రామక్క (84) గురువారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో రామక్క బాధ పడుతూ తుది శ్వాస వదిలారు. సమాచారం తెలిసిన నేతలు ఐవీ పక్కిరా రెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి, జయలక్ష్మి రెడ్డి, ఇటిక్యాల బాలి రెడ్డి, నంద్యాల ప్రసాద్, నాయుడు, రవి ప్రకాష్ రెడ్డి, కళ్యాణ్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి తదితరులు రామక్క పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలి పారు. పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తల కన్నీటి వీడ్కోలుతో రామక్క పార్థీవ దేహానికి శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు.

అన్నప్రసాద పథకానికి విరాళం

విశాలాంధ్ర - శ్రీశైలం: శ్రీశైల మహా క్షేత్రంలో దేవస్థానం వారు నిర్వహిస్తున్న నిత్యాన్న ప్రసాద పథకానికి కర్నూలుకు చెందిన కె.సురేష్ ఒక లక్ష 116 రూపాయలు విరాళంగా అందించారు. ఈ విరాళాన్ని ఆలయ ఈవో జి.సాములుకి అందించగా దాతకు స్వామి అమ్మవాళ్ళ లడ్డు ప్రసాదాలు విరాళానికి సంబంధించిన రసీదు అందించి దాతను ప్రోత్సహించారు.

కనుల పండుగ్గా శ్రీలక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం

విశాలాంధ్ర - శిరివెళ్ల : వేద పండితుల మంత్రోచ్ఛ రణలు భక్తుల గోవింద నామాల మధ్య శిరివెళ్ల మండల కేంద్రంలో వెలసిన శ్రీదేవి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి కళ్యాణం కనుల పండువగా జరిగింది. అర్చ కులు పవన్ శాస్త్రి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగిన స్వామివారి కళ్యాణ మహో త్సవం తిలకించేందుకు వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం లో నిండిపోయింది. వెంకటాపురం గ్రామానికి చెందిన కొనుగోటి వెంకటరెడ్డి రాజేశ్వరి దంపతులు, శిరివెళ్ల గ్రామానికి చెందిన శ్రీధర్ దంపతులు ఇరువురు స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. అధిక సంఖ్యలో హాజరైన భక్తులతో పాటు దాదిరెడ్డి కుటుంబ సభ్యులు కళ్యాణ మహోత్సవంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. నమో నారసింహం గోవిందాయ నమః అంటూ భక్తులు ఆధ్యాత్మిక వైభవంతో పరవశించిపోయారు.

వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని బెలుం గ్రామా నికి చెందిన మెట్ట చిన్న రామయ్య (30) ఫినాయిల్ తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు సిఐ రమేష్ బాబు శుక్రవారం తెలిపారు. సీఐ వివరాల మేరకు చిన్న రామయ్య మద్యానికి బానిస అయ్యాడన్నారు. శుక్రవారం ఉదయం మద్యానికి రూ.500లు కావాలని భార్య శోభాను అడిగా డన్నారు. ఆమె డబ్బులు లేవని చెప్పి కూలి పనికి వెళ్లిందని, దీంతో చిన్న రామయ్య ఇంట్లోనే ఫినాయిల్ తాగి మరణించాడన్నారు. శోభ ఇంటికి చూసేటప్పటికి అప్పటికే చిన్నరామయ్య మృతి చెందాడన్నారు. శోభ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

కారు బోల్తా..

విశాలాంధ్ర -చాగలమర్రి: మండలంలోని మద్దూరు మెట్ట సమీపంలో 40 వ జాతీయ రహదారి పై కారు బోల్తాపడి ఒకరు గాయపడ్డ సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. తెలంగాణ రాష్ట్రం అలం పూరుకు చెందిన కుటుంబ సభ్యులు తిరుపతికి కారులో వెలుతుండగా మద్దూరు మెట్ట సమీపంలో 40 వ జాతీయ రహదారిపై అదుపు తప్పి బోల్తా పడి సమీపంలోని పొలాల్లోకి దూసుకెళ్ళింది. ఈ ప్రమాదంలో జయమ్మ అనే మహిళ గాయపడింది. గాయపడ్డ జయమ్మను టోల్ ప్లాజా అంబులెన్స్‌లో ఆళ్ళగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

దిగువ అహోబిలంలో అంగరంగ వైభవంగా రథోత్సవం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన దిగువ అహోబిలంలో ప్రహ్లాద వరద స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్ల రథోత్సవం వైభవంగా జరిగింది. ఉత్సవ మూర్తులైన ప్రహ్లాద వరద స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. మామిడి తోరణాలు, పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరిం చిన రథమండపములో స్వామివారిని, అమ్మవార్లను ఆసీనులను చేశారు. అహోబిలం 46వ పీఠాధిపతి మొదటగా రథంలో ఆసీనులైన స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. మొదటి పూజ అనంతరం వేలాది మంది భక్తుల గోవింద నామ స్మరణల మధ్య రథోత్సవం ఆలయ మాడ వీధుల గుండా నిర్వహిం చారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ స్వామి అమ్మవార్లకు కళ్యాణం జరిగిన రోజున దర్శించుకోలేని భక్తుల కోసం, లోక సంక్షేమం కోసం రథోత్సవ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ రథోత్సవ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. డిఎస్పి ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో సీగట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

రథోత్సవానికి హాజరైన టిడిపి యువ నాయకులు భూమా జగద్విఖ్యాత్ రెడ్డి: దిగువ అహోబిలంలో శు క్రవారం జరిగిన రథోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సోదరుడు ఆళ్లగడ్డ తాలూకా టిడిపి యువ నాయకులు భూమా జగద్విఖ్యాత్రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పూజలో పాల్గొని రథోత్సవ ప్రారంభంలో రథంను లాగారు. టిడిపి నాయకులు చింతకుంట్ల రామశేఖర్ రెడ్డి, సిద్ధం రెడ్డి జాఫర్ రెడ్డి, అహోబిలం టిడిపి నాయకులు గూడూరు సజీవరాయుడు, గంగాధర్ ఉన్నారు.

రథోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గంగుల: దిగువ అహోబిలంలో జరిగిన రథోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రహ్లాద వరదస్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆయనతో పాటు మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి కుమారులు గంగుల ఫణి కుమార్ రెడ్డి, గంగుల భరత్ రెడ్డి, ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి, నాయకులు గంగుల రామిరెడ్డి, వైస్ ఎంపీపీ నాసారి ప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, యాదవాడ నరసింహారెడ్డి, నరసాపురం ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేలాదిమందికి మజ్జిగ, పానకం, వడపప్పు పంపిణీ: దిగువ అహోబిలంలో శ్రీ రంగారావు గోష్టి సభ్యుల సహకారంతో బ్రహ్మోత్సవాల్లో విచ్చేసిన వేలాది భక్తులకు మజ్జిగను, పానకం, వడపప్పును భక్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ డిఈఈ రవికాంత్ చౌదరి, ఉప్పల ప్రసాదు, మల్లె వీరచంద్ర, శేషు నాయక్, ఎలక్ట్రికల్ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర - దేవనకొండ: జిల్లాలోని దేవనకొండ మండల గద్దెరాళ్ల మారెమ్మ దేవర మూడేళ్లకోసారి జరుగుతుంది. ఈ జాతర ఉత్సవం సమీపిస్తున్న నేప థ్యంలో అక్రమ మద్యం వ్యాపారం ఊపందు కుంటోంది. గ్రామాల్లో ఇప్పటికే కర్ణాటక నుంచి పెద్ద ఎత్తున టెట్రా ప్యాకెట్ల మద్యం నిల్వ చేసినట్లు సమాచారం. పల్లెల్లో వీధి చివరి వరకూ టెట్రా ప్యాకెట్లు చేరుకో వడంతో, ఉత్సవం రోజున మద్యం మత్తు ఏ స్థాయికి చేరుతుందో అనే ఆందోళన వ్యక్తమవుతోంది. గత జాతర సందర్భంలో ఇదే పరిస్థితి నెలకొంది. ఎక్సైజ్, పోలీస్ శాఖలు కేవలం కనుబొమ్మలెత్తి చూసి వెళ్ళిపోయాయని, నిజంగా మద్యం మాఫియాపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ప్రాంతం కర్ణాటక సరిహద్దు కావడంతో తక్కువ ధర మద్యం ట్రక్కులు, ఆటోలు, ద్విచక్ర వాహనాల ద్వారా రహస్యంగా తరలించ బడుతోందని, ముఖ్యం గా రాత్రి వేళల్లో పెద్ద ఎత్తున సరఫరా జరుగు తోందని విశ్వస నీయ వర్గాల సమా చారం. మూ డేళ్ల కోసారి జరిగే ఈ జాతర ఉత్సవం సందర్భంగా, పండగ హంగులను మద్యం వ్యాపారులు తమ లాభాల వేదికగా మార్చుకున్నారు. ప్రజలు దేవర ఉత్సవంలో భక్తిశ్రద్ధలతో పాల్గొనాల్సిన ఉండగా, మద్యం మత్తు లో ఆలయ ప్రాంగణం నుంచి వీధుల వరకు అనా గరిక దృశ్యాలు కనిపించేలా మారుతోంది. పల్లెల్లో మద్యం నిల్వలను దాచిపెట్టి, ఉత్సవం రోజున ఒక్కసారిగా మార్కెట్లోకి విడుదల చేసే వ్యూహం మద్యం మాఫియా అమలు చేస్తోందని స్థానికులు చెబుతున్నారు. పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు చిన్నచిన్న దాడులు నిర్వహిస్తున్నప్పటికి, అసలు మద్యం నిల్వలను పట్టుకోవడంలో విఫలమయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు. గత జాతరలో ఇలాంటి దుస్థితి నెలకొనగా, ఈసారి కూడా అలాగే జరుగుతుందనే ఊహాగానాలు బలంగా వినిపిస్తోంది. ముందస్తు చర్యలు తీసుకోకపోతే, ఈ మూడేళ్లకోసారి భక్తిపా రవశ్యంతో జరిగే జాతర మద్యం ముత్తుతో ముగుస్తుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం, పోలీసులు, ఎక్సైజ్ శాఖ ఈసారి ఎంతవరకు కఠినంగా వ్యవహరిస్తాయో చూడాల్సిందే. లేనిపక్షంలో వచ్చే జాతరకు ఇదే పరిస్థితి కొనసాగుతుందని, అక్రమ మద్యం వ్యాపారం రోజురోజుకూ పెరిగిపోతుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఎస్సెస్సీ పరీక్షల విధులు మినహాయించాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ఈ నెల 17 నుంచి జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షల పర్యవేక్షణ ఇన్విజి లేటర్ విధుల నుంచి దీర్ఘకాలిక వ్యాధిగ్ర స్తులు, గర్భిణీలు బాలింతలు, దివ్యాంగులు, పదవి విరమణ దగ్గర పడ్డ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్, అకాడమిక్ కమిటీ సభ్యులు మహదేవప్ప డిమాండ్ చేశారు. శు క్రవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో మండల విద్యాధికారి శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎస్టియు జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎంసి సుంకన్న మీడియాతో మాట్లాడుతూ సంబంధించిన సమస్యపై ఉన్నత స్థాయి అధికారులు దృష్టి సారించి అధిక వేడిమి నుంచి ఉపశమనం కల్పించాలని కోరారు. సాను కులంగా స్పందించిన మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులుపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తానని భరోసా ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు చింతకుంట రామకృష్ణ, సుధాకర్ బాబు, సూర్యుడు, అబ్దుల్ నబీ, చిరంజీవి, ప్రబన్న, నాగ భూషణం, కాంతా రావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చేతిరాతను మార్చే వాడు గురు బ్రహ్మ

విశాలాంధ్ర - గోనెగండ్ల: మహాత్మా గాంధీ చెప్పిన ప్రకారం నుదిటి రాత రాసేవాడు బ్రహ్మ అయితే చేతి రాతను మార్చేవాడు గురు బ్రహ్మ అని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ షాహీన్ పర్వీన్ అన్నారు. శుక్రవారం గోనెగండ్ల మండల పరిధిలోని గాజులదిన్నె గ్రామంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ నందు ఈరోజు జరిగిన ఉచిత హ్యాండ్ రైటింగ్ ప్రోగ్రాంలో ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ షాహీన్ పర్వీన్ మాట్లా డుతూ పిల్లలు చేతిరాతను మార్చుకుంటే వారి భవిష్యత్తును మార్చు కున్నట్లే నని, పిల్లవాడు కేవలం చదువుకే పరిమితం కాకుండా వారి చేతిరాతను మార్చుకోవాల్సిన అవసరం చాలా ఉందని తెలిపారు. వాటి వల్ల ఉపయోగాలు చాలా ఉన్నయని తెలుపుతూ ఈ సందర్భంగా వారి పాఠశాలలో లుసిడా హ్యాండ్ రైటింగ్ ట్రైనర్ ఎస్.రాజశేఖర్ పిల్లల చేతిరాతను ఒక్క రోజులోనే చక్కటి రాతను నేర్పించాడనీ, ఒక్క రోజులోనే చక్కటి హ్యాండ్ రైటింగ్ నేర్పడం పాఠశాల యాజ మాన్యంకు చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు.

మంచి నీళ్లవ్వని నగరపాలక సంస్థ

విశాలాంధ్ర - కర్నూలు: నగరంలో నగరపాలక సంస్థ పాలన చూస్తుంటే ఆశ్చర్యం వేస్తుందని, బాగా పన్నులు కట్టే ఎన్ఆర్ పేట ,కొత్తపేట నర్సింగరావుపేట లాంటి ప్రాంతంలో తాగడానికి మంచినీళ్ల కోసం కటకటాలాడాల్సిన పరిస్థితి వచ్చిందంటే నగరపాలక సంస్థ పాలన ఎలా ఉందో చాలా స్పష్టంగా అర్థం అవుతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారానికై సీపీఐ(ఎం) చేపట్టిన ప్రజా చైతన్య యాత్రను ఆయన శు క్రవారం రోజా ప్రాంతంలో ప్రారంభిస్తూ మాట్లాడారు. సీపీఐ(ఎం) ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం.రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రజల దగ్గరికి వెళ్లి ప్రజా సమస్యలు అడుగుతుంటే ప్రజలు కన్నీరు మున్నీరు అవుతున్నారని, సొంత ఇంటిలో ఉండి అద్దె ఇంటిలో ఉన్నట్లు ఉందని ప్రజలు వాపోతున్నారని ఆయన తెలిపారు. జగన్మోహన్ రెడ్డిని ఉదయం లేచినప్పటి నుండి సాయంత్రం దాకా విమర్శలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో ఇంటి పన్నులు పెంచుతూ జగన్ తీసుకొని వచ్చిన జీవోలను ఎందుకు రద్దు చేయలేదని ఆయన సవాలు చేశారు. జగన్ పరిపాలన చేస్తున్నాడా చంద్రబాబు నాయుడు పరిపాలన చేస్తున్నాడా, అర్థం కాని పరిస్థితిలో ఉందని ఆయన తెలిపారు. నిజంగా చంద్రబాబు నాయుడు పరిపాలన చేస్తుంటే జగన్ చేసిన చట్టాలు జగన్ వేసిన భారాలు తగ్గించాలన్నారు. అలా తగ్గిస్తానని చెప్పిన మాట ఎక్కడికి వెళ్లిందని ఆయన తెలిపారు. నగరపాలక సంస్థకు రెగ్యులర్‌గా మిస్‌కాకుండా పన్నులు కట్టే మధ్య తరగతి ప్రజలు ఉన్న ప్రాంతాల్లో త్రాగునీటికి కటకటాలాడుతు న్నారంటే నగరపాలక సంస్థ పాలన ఎలా ఉందో అర్థం అవుతుందని పన్నులు వసూలు చేయడానికి పెట్టే శ్రద్ధ ప్రజల కనీస అవసరాలు తీర్చడంలో ఏ మాత్రం కనపరచడం లేదని ఆయన ఘాటుగా విమర్శించారు. ఒకవైపు విద్యుత్ భారాలు మరోవైపు ఇంటి పన్నుల భారారు భరించలేక ప్రజలు సతమతమవుతున్నారన్నారు. సీపీఐ(ఎ) నగర నాయకులు అబ్దుల్లా, రామకృష్ణ, మదిలేటి, మహేష్ చెన్నయ్య పాల్గొన్నారు.

ఘనంగా చెన్న సోమేశ్వర స్వామి రథోత్సవం

విశాలాంధ్ర - సి.బెళగల్: హర హర మహాదేవ శంభో శంకర అంటూ వేలాది భక్తుల హర్ష ధ్వనాల మధ్య స్వయంభూగా వెలసిన శ్రీ చెన్న సోమేశ్వర స్వామి రథోత్సవం వేలాదిమంది భక్తుల మధ్య గురువారం రాత్రితెల్లవారితేశుక్రవారం తెల్ల వారు జామున భక్తులకు కన్నుల పండగ కమనీ యంగా రథోత్సవం ముగిసింది. వారం రోజుల పాటు జరిగిన రథోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించి గురువారం రాత్రి తెల్లవారితే శుక్రవారం జరిగిన స్వామివారి రథోత్సవంకు కర్ణా టక, తెలంగాణ, మహారాష్ట్ర తదితర సుదూర ప్రాంతాల నుండి హాజరైన భక్తులు శివనామస్మరణ చేస్తూ రథోత్సవ వేడుకలను ముగించారు. మొదట స్వామి వారికి కుంభం కడవను భారీ ఊరేగింపుగా స్వామి వారి చెంతకు చేర్చి స్వామివారి రథోత్సవం కు బలి తదితర కార్యక్రమాలు అలాగే నిత్య హోమ పూజలు

పట్టణంలో నిఘా నేత్రాల పర్యవేక్షణ

విశాలాంధ్ర -వెల్దుర్తి: పట్టణం నిఘానేత్రాల పర్యవేక్షణలో ఉన్నట్లు ఎస్సై బి.అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ పట్టణం, హైవే పట్టణం మొత్తం సీసీ కెమెరాల పర్యవేక్షణలో నిఘా నేత్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. దీంతో పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా. నిఘా నేత్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిఘా నేత్రాల ద్వారా ట్రాఫిక్ నియంత్రణ పట్టణంలోని పురవీధుల గుండా ఎక్కడ కూడా నేరాలకు పాల్పడకుండా పర్యవేక్షించడం కోసమే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాత్రి వేళలో గస్తీలను పెంచి నేరాలకు పాల్పడకుండా అవగాహన కల్పించడంతోపాటు నిఘా నేత్రాలు మనకెంతో తోడ్పాటు అవుతాయని వెల్లడించారు. కర్నూల్ వైపు హనుమాన్ జంక్షన్ వద్ద నాలుగు కెమెరాలు ఏర్పాటు చేశామని, అదేవిధంగా పాత బస్టాండ్, ప్రభుత్వ వైద్యశాల నందు. రామలకోట రోడ్డు నందు ఏర్పాటుచేసినట్లు,నిఘా నేత్రాల వలన బైకు దొంగతనాలు, ట్రాఫిక్ నియంత్రణ, జేబుదొంగలు, ఆకతాయి లపైనిగా,లాండ్ ఆర్డర్ అదుపులో ఉంచేందుకు నిఘా నేత్రాలు ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.